

మన
భానుప్రభ
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం



గురువారం 29 అక్టోబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2

పేద ఆర్యవైశ్యులకు బాసటగా శ్రీ వాసవి రక్షణ కవచం







భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

పేద ఆర్యవైశ్యులకు బాసటగా శ్రీ వాసవి రక్షణ కవచం నిలుస్తుందని శ్రీ వాసవి రక్షణ కవచం గౌరవ సలహాదారులు తప్సీ గాంధీ, కలకోట లక్ష్మయ్య, చల్లా సత్యనారాయణ లు తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి సేవాసమితి కార్యాలయంలో సూర్యాపేటకు చెందిన పేద ఆర్య వైశ్యులు బెలిదే చంద్రశేఖర్ , పద్మ దంపతులకు పదివేల రూపాయల విలువగల సైకిల్, బీరువా, రెండు వాటర్ క్యాన్లు శ్రీ వాసవి రక్షణ కవచం వ్యవస్థాపకులు బచ్చు పురుషోత్తం తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేటలో శ్రీ వాసవి రక్షణ కవచం స్థాపించి ఆర్యవైశ్యుల నుండి ప్రతినెలా వంద రూపాయలు సేకరించి ఒక పేద ఆర్యవైశ్యునకు పదివేల రూపాయలు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. గత నెల సూర్యాపేటకు చెందిన నీళ్ల రాజ్యలక్ష్మి ఆపరేషన్ నిమిత్తం పదివేల రూపాయలు ఇవ్వడం జరిగిందని, రెండవ నెల గా మంచినీరు సప్లై చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న చంద్రశేఖర్ కు అందజేసినట్లు తెలిపారు. పేద ఆర్యవైశ్యుల కొరకు ఏర్పాటుచేసిన శ్రీ వాసవి రక్షణ కవచం లో ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి రక్షణ కవచం సభ్యులు దేవరశెట్టి సత్యనారాయణ, వీరవెల్లి భాస్కర్, దేవరశెట్టి నాగరాజు, బచ్చు శ్రీనివాస్ ,సోమా ప్రవీణ్ కుమార్, ఉప్పలంచు కృష్ణ,బ్రాహ్మణపల్లి సంతోష్ కుమార్, జర్నలిస్ట్ కృష్ణ, చిత్తలూరు శ్రీధర్, సోమ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

నేను సైతం శ్రీ వాసవి సేవా సమితిలో







భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేటలో సమాజ సేవే లక్ష్యంగా పనిచేస్తున్న శ్రీ వాసవి సేవా సమితిలో మేము సైతం ముందు ఉంటామని తెలుపుతూ సూర్యాపేటకు చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు తప్సీ గాంధీ, కలకోట లక్ష్మయ్య, బ్రాహ్మణపల్లి సంతోష్ కుమార్ లు మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి సేవా సమితి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు కోశాధికారి సోమా ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజసేవ లక్ష్యంగా పనిచేస్తున్న శ్రీ వాసవి సేవాసమితిలో సభ్యత్వం తీసుకున్నట్లు తెలిపారు. శ్రీ వాసవి సేవా సమితి ద్వారా జరిగే సామాజిక సేవా కార్యక్రమాల్లో సైతం మా వంతుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో శ్రీ వాసవి సేవా సమితి సహాయ కార్యదర్శి బచ్చు శ్రీనివాస్ సభ్యులువీర వెల్లి భాస్కర్, చల్లా సత్యనా రాయణ, సోమ శ్రీశైలం, దేవర్శెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు...

జర్నలిస్టులకు రక్షణ చట్టం,జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలి



భానుపురి/సూర్యాపేట టౌన్

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, ఉద్యోగ భద్రత, వృత్తిపరమైన స్వేచ్ఛ కోసం ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) నిరంతరం పోరాడుతోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య, కార్యదర్శి ముశం హరి ప్రసాద్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పాత బ్లూసి కేఫ్ సెంటర్‌లో ఐఎఫ్‌డ బ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు మరియు బ్రెడ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జర్న లిస్టుల సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్, కేబుల్ టీవీ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో టిడబ్ల్యూజేఎఫ్‌లో చేరాలని పిలుపు నిచ్చారు. జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సంఘానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు.

మానవ కర్మలను తొలగించేందుకు రుద్ర సహిత కాలభైరవ మహా యజ్ఞం





భానుపురి /సూర్యాపేట కల్చరల్

హిందూ ధర్మంలో ప్రతి హిందువు సంవత్సరానికి ఒక్కసారైనా యజ్ఞం వ్రతం నిర్వహించాలని వేదాలు చెబుతున్నాయని ఏ హోమము, వ్రతాలు చేయలేని భక్తజనులు, పేదల కోసం సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీ బాల మానస మహా విద్యాపీఠం అధ్వర్యంలో శ్రీ రుద్ర సహిత కాలభైరవ మహా యజ్ఞం నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ సద్గురు భవాని స్వామీజీ తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని యర్రం శెట్టి ఉపేందర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహా యజ్ఞం కు సంబంధించిన వివరాలను స్వామీజీ వెల్లడించారు. యజ్ఞ యాగాదుల ఖర్చులు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆ ఖర్చులను భరించలేక యజ్ఞాలు యాగాదులు కుంటుపడుతున్నాయని అన్నారు. సమాజ శ్రేయస్సు కోరి మానవ కర్మలను తొలగించేందుకు గురువు శ్రీశ్రీశ్రీ పరమహంస పరిరజాకాచార్యులు శ్రీ శ్రీ సుదర్శన ఆశ్రమ స్వామిజి ఆశీస్సులతో 1008 మంది దంపతులచే మొట్టమొదటిసారిగా 2012లో లక్ష్మీనారాయణ యాగం, 2015లో రెండవసారి శ్రీ చక్ర మహా యజ్ఞం, మూడవసారి 2020లో శ్రీ మానసా దేవి మహా యజ్ఞం, నాలుగవసారి శ్రీ మహా మృత్యుంజయ పశుపతాత్ర మహాయాగం, ఐదవ సారి 2024లో మహా లలిత యజ్ఞం, ఆరవసారి 2025లో ధన్వంతరి సహిత హనుమాన్ మహా యజ్ఞం, ఏడవసారి 2026 లో రాజ శ్యామల మహా యజ్ఞం, ఎనిమిదవ సారి 2026లో శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి మహా యాగము నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం తొమ్మిదవ సారి డిసెంబర్ 1, 2026 లో 1116 మంది దంపతులచే శ్రీ రుద్ర సహిత కాలభైరవ మహా యజ్ఞాన్ని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తిరుమల నగర్ రోడ్ నెంబర్ 24, 100 ఫీట్ల కలెక్టరేట్ రోడ్ అమ్మ గార్డెన్ ఎదురుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడికి అందుబాటులో ఉండే విధంగా ప్రతి ఒక్కరు ఈ యజ్ఞంలో పాల్గొనేలా కేవలం 1516 రూపాయలు చెల్లించి హోమంలో పాల్గొనే అవకాశాన్ని తమ ట్రస్టు కల్పిస్తుందన్నారు. ధనవంతులు ఎలాగైనా యజ్ఞలు యాగాలు చేయగలుగుతారని పేదవాళ్లు అవి చేయలేరని ప్రతి పేదవానికి అందుబాటులో యజ్ఞంలో పాల్గొనేలా అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నవంబర్ 30న జరిగే గణపతి, అమ్మవారి ఆగమనం, గణపతి పూజ పుణ్యాహవాచనం, మండప స్థాపన కలశ స్థాపన పంచగవ్య ప్రాశన, అగ్ని మదనం, సహస్ర మోదక గణపతి హోమం, చండీ హోమం, మంగళహారతి తీర్థప్రసాద వితరణ, డిసెంబర్ 1న మంగళవారం జరిగే కాలభైరవ స్వామి ఆవాహనం విశేష పూజ, కాలభైరవ హోమం, విశేష ఆశీస్సులు మహా పూర్ణాహుతి, మంగళహారతి తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్ జహీర్, నాయకులు సలిగంటి వీరేందర్, యర్రంశెట్టి ఉపేందర్ తులసి, సంకురిశెట్టి పరమేష్ సబిత, ప్రసాదు, వాసుదేవరావు సరళ, ఆనందరావు అనిత, శ్రీనివాస్ రెడ్డి ఉమా, సంజీవరెడ్డి ఉదయ శ్రీ ,శ్రీనివాస్ రెడ్డి పద్మ , రాంరెడ్డి రమ, వెంకట్ రెడ్డి కళావతి, శ్రీనివాసరావు శిల్ప, లక్ష్మారెడ్డి సంధ్య, ట్రస్టు సభ్యులు జెట్టి రవికుమార్, రాజిరెడ్డి, శ్రవణ్ కుమార్, క్రాంతికుమార్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలి

భానుపురి/సూర్యాపేట టౌన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలని పది వేలు రూపాయలు కట్టిన ఎల్ఆర్ఎస్ పై ప్రభుత్వం ఇప్పటికైనా స్పష్టత ఇవ్వాలని తెలంగాణ రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, పంతంగి వీరస్వామి గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి విలేకరులతో మాట్లాడారు. పాత వెంచర్ల ప్లాట్ల రిజిస్ట్రేషన్ కొరకు ఎదురుచూస్తున్న ప్రజలు ప్రభుత్వం పది వేల రూపాయలు మీ సేవ ద్వారా ఎల్ఆర్ఎస్ కొరకు రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి కట్టించుకొన్న ప్రభుత్వం నేటికీ దానిపై స్పష్టత ఇవ్వలేదన్నారు. పట్టా పాస్ బుక్ పై ఒక ఎకరం రెండు ఎకరాలు లోపు ఉన్న భూములను నాలా కన్వెన్షన్ మీద ప్లాట్ నెంబర్లు వేసి రిజిస్ట్రేషన్ చేసే విధంగా ప్రభుత్వం నూతన జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. పేదలు వారి కుటుంబ అవసరాల నిమిత్తం,కూతుళ్ళ పెళ్లిళ్ల కోసం ఒక్కొక్క రూపాయి వెనకేసుకొని చిన్నపాటి భూములను కొనుగోలు చేశారన్నారు.అట్టి భూములపై కూడా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసేందుకు వెనకాడితే పేదలు మరింత ఆర్థిక కూబిలోకి వెళ్లే ఆస్కారం ఉందన్నారు. ఒక ఎకరం పైబడిన భూములపై నాలా కన్వర్షన్ మీద రిజిస్ట్రేషన్ చేయాలని చెప్పారు. భూముల కొనుగోలుపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి నేడు దీన స్థితికి దిగజారారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయేతర భూమిని తమ అవసరాల కోసం గ్రామపంచాయతీ పట్టా పాస్ బుక్ నుండి లేఔట్లలో ప్లాట్లకు నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దానిని కూడా పునరాలోచించి యజమనూలు తమకి అవసరం ఉన్నంత వరకే అమ్ముకునే వెసలుబాటు గతంలో ఉన్నట్లే కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు అని పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. హైదరాబాదు జిహెచ్ఎంసి పరిధిలో వంద గజాల ప్లాట్ లకు 18 వెడల్పు 20 వెడల్పు ఉన్నటువంటి ప్లాట్లకు పరిమిషన్ ఇవ్వడం లేదు అని ప్రభుత్వం పై మండిపడ్డారు. ప్రభుత్వం వీటిపై సానుకూల నిర్ణయం తీసుకోకపోతే కొందరు ఆత్మహత్య చేసుకునే పరిస్థితుల్లో కూడా ఉన్నారని పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. సూర్యాపేట జిల్లాలో 14వ వార్డు లొ కృష్ణ కాలనీలో గత 20 సంవత్సరాల క్రితమే 8 గంటల స్థలం రిజిస్ట్రేషన్ ఆఫీస్ కోసం ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 142 సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు కేవలం కొన్ని మాత్రమే సొంత భవనాలు ఉన్నాయన్నారు. మిగతావి అద్దె భవనాలకు ఉంటున్నాయి అన్నారు. కావున అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు పక్కా సొంత భవనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నూతన భవనాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ధరణి వెబ్సైట్లో పాత డిజిటల్ ను యాప్ తీసేసారు.అలా తీయడం వల్ల రైతులకు పేర్లు ఆన్లైన్లో రావట్లేదు వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. పది వేల రూపాయలు కట్టిన ఎల్ ఆర్ ఎస్ ను పరిష్కరించాలి అన్నారు. వెంచర్ల ప్లాట్లను నాలా కన్వెన్షన్ కింద రిజిస్ట్రేషన్ అయ్యేటట్టు దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పునరాలోచించి మరో నూతన జీఓని విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సూర్యాపేట



రియల్ ఎస్టేట్ జిల్లా అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి అమరవాది శ్రావణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి జిల్లా కార్యదర్శి అయితగాని మల్లయ్య గౌడ్ వెంకన్న ఆకుల మారయ్య గౌడ్, రాష్ట్ర కార్యదర్శి, ఖమ్మంపాటి అంజయ్య గౌడ్ పట్టణ కార్యదర్శి పట్టేటి కిరణ్ రాపర్తి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రమోషన్ తో పాటు బాధ్యతలు పెరుగుతాయి

భానుపురి/సూర్యాపేట టౌన్.

ఆర్మూడ్ రిజర్వ్ నందు కానిస్టేబుల్స్ గా పని చేస్తున్న రాంబాబు, రామారావు, అశోక్, బషీర్ లు నలుగురు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందారు. ఈమేరకు జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా ఎస్పి నరసింహ ప్రమోషన్ పొందిన హెడ్ కానిస్టేబుల్ లకు ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగోన్నతి తో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతలు కు అనుగు ణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఎస్పీ గారు కోరినారు. క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవించాలని సమన్వయంతో ముందుకెళ్లాలని కోరినారు. ఆరోగ్యం పట్ల, కుటు ంబాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎస్పీ



వెంట అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఆర్మూడ్ డీఎస్పీ నరసింహ చారి, ఆర్.ఐ ప్రవీణ్ కుమార్, పోలీస్ సంఘం అధ్యక్షులు రమేష్, కార్యదర్శి కిరణ్, సిబ్బంది ఉన్నారు.

లీ సర్వే, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి

భానుపురి/యాదాద్రి భువనగిరి :



రీ-సర్వే, భూ భారతి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని యాదాద్రి భువనగిరి రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి అన్నారు. బుధవారం రెవిన్యూ అదనపు కలెక్టర్ ఛాంబర్లో రెవెన్యూ అధికారులు, జిల్లాలోని తహసీల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో జిల్లాలో రీ-సర్వే పురోగతి, భూ భారతి దరఖా స్తుల పరిష్కారం, పెండింగ్లో ఉన్న అంశాలపై సమీక్షించారు. రీ-సర్వే ప్రక్రియను నిర్దేశిత లక్ష్యాలకు అనుగు ణంగా ముందుకు తీసుకెళ్లాలని, భూ భారతి కింద అందిన దరఖా స్తులను ప్రాధాన్యతా క్రమంలో పరి శీలించి, పెండింగ్లో ఉన్న వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు .అలాగే, ఆయా మండలాల్లో రీ-సర్వే, భూ భారతి దరఖాస్తుల పరిష్కా రానికి సంబంధించి ప్రతిరోజూ సాధించిన పురోగతిపై నివేదికలు సమర్పిం చాలని సూచించారు. పెండింగ్ అంశాల పరిష్కారంలో జాప్యం లేకుండా అధికా రులు బాధ్యతాయుతంగా పనిచే యాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా రెవెన్యూ అది, కారి జయమ్మ,రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, సంబం ధిత రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు వసుదైక కుటుంబం, కోగ్టా ఫైనాన్షియల్ చేయూత అభినందనీయం

-పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ సూర్యాపేట విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగుల పంపిణీ

భానుపురి/సూర్యాపేట:

రెల్లా శ్రీనివాస్ నేతృత్వంలోని వసుదైక కుటుంబం జైపూర్కు చెందిన కోగ్టా ఫైనాన్షియల్ వారి సహకా రంతో సోమవారం సూర్యాపేటలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. సూర్యాపేట మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బ్యాగులను అందజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ నివేదిత లక్ష్మాధి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వివిధ రూపాల్లో సహాయ సహకారాలు అందిస్తున్న వసుదైక కుటుంబం, కోగ్టా ఫైనాన్షియల్ సంస్థల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు అండగా నిలుస్తూ, వారు తమ గమ్యాన్ని చేరుకునే వరకు ఇటువంటి సేవా కార్యక్రమాలను కొనసాగి ంచాలని కోరారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి



స్వచ్ఛంద సంస్థలు, దాతలు అందించే సహకారం ఎంతో విలువై నదని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రోత్సా హాన్ని నింపుతాయని అన్నారు.ఈ కార్యక్ర మంలో వసుదైక కుటుంబం ప్రతినిధి సత్యకుమార్, వార్డు కౌన్సిలర్



వెలుగు వెంకన్న, పాఠశాల ప్రధానో పాధ్యా యురాలు గోలి పద్మ, ఉపాధ్యాయులు తదిత రులు పాల్గొన్నారు.

జనగణన 2027 నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

భానుపురి/యాదాద్రి భువనగిరి:

యాదాద్రి భువనగిరి జిల్లాలో జనగణన--2027 నిర్వహణకు అవసర మైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్, తెలంగాణ భారతి హోలికేరి అధికారులకు సూచించారు. బుధవారం జిల్లాలో జనగణన--2027 నిర్వహణకు సంబంధించి నిర్వ హించిన సమీక్ష, శిక్షణ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్, తెలంగాణ భారతి హోలికేరి,జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరే షన్స్, తెలంగాణ భారతి హోలికేరి మాట్లాడుతూ జనగణన నిర్వహణకు సంబం ధించి చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, ఎన్యూమరేషన్ బ్లాకుల రూపకల్పన, స్వీయ గణన ప్రక్రియ, ప్రతి వ్యక్తిని జనగణన పరిధిలోకి తీసుకురావడం వంటి అంశాలపై అధికారులకు వివరించారు.

-ఎన్యూమరేషన్ బ్లాకుల రూపకల్పనలో ఖచ్చితత్వం

జనగణనలో భాగంగా ప్రతి హౌస్ లిస్టింగ్ బ్లాక్ (హెచ్ ఎల్ బి)లోని జనాభా వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, మార్గదర్శకాలకు అనుగు ణంగా ఎన్యూమరేషన్ బ్లాకులను (ఈ బి ఎన్) రూపొందించాలని భారతి హోలికేరి సూచించారు. సాధారణంగా ఒక్కో ఎన్యూమరేషన్ బ్లాక్లో సుమారు 800 మంది జనాభా ఉండేలా చూడాలని, బ్లాకుల సరిహ ద్దులను స్పష్టంగా గుర్తించి, జనాభా వివరాల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

-స్వీయ గణనపై ప్రజలకు అవగాహన కల్పించాలి

ప్రజలు స్వయంగా ఆన్లైన్లో తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకునే స్వీయ గణన ప్రక్రియపై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచిం చారు. ఈ ప్రక్రియను ప్రజలు సద్వినియోగం చేసు కునేలా అవసరమైన సమాచా



రాన్ని అందించాలని, స్వీయ గణన ద్వారా నమోదు చేసిన వివరాలను నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా తదుపరి జనగణన ప్రక్రియలో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

-ప్రతి వ్యక్తి జనగణనలో నమోదయ్యేలా చూడాలి

జనగణనలో ప్రతి వ్యక్తి, ప్రతి కుటుంబం తప్పనిసరిగా నమోదయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఎవరూ మినహా యించబడకుండా, ఒకే వ్యక్తి వివరాలు రెండుసార్లు నమోదు కాకుండా క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టాలని తెలిపారు. జనగణన వివరాల ఖచ్చితత్వాన్ని పెంపొందించేందుకు ఛార్జ్ అధికారులు, అదనపు ఛార్జ్ అధికారులు, సంబంధిత సిబ్బంది సమన్వయంతో



పనిచేయాలని పేర్కొ న్నారు. జనగణన--2027 విజయవంతంగా నిర్వహించేందుకు ముంద స్తు ప్రణాళిక, పకడ్బందీ ఏర్పాట్లు, ఈబీల ఖచ్చితమైన రూపకల్పన, స్వీయ గణనపై ప్రజల్లో అవగాహన, ప్రతి ఒక్కరినీ జనగణన పరిధిలోకి తీసుకురావడం వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని భారతి హోలికేరి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, సంబంధిత జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు, ఛార్జ్ అధికా రులు, అదనపు ఛార్జ్ అధికారులు, జిల్లా కో ఆర్డినేటర్ రవీందర్ నాయక్, ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.